www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 18 అక్టోబర్ 2025

5

చిత్తూరు

పంటలపై ఒంటరి ఏనుగు దాడి

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ పాతపేట గ్రామపరిసరాల్లో శుక్రవారం తెల్లవారు జామున ఒంటరి ఏనుగు పంటలను ధ్వంసం చేసింది. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం గోగులమ్మ వంక నుంచి వచ్చిన ఏనుగు పాతపేట పంచాయితీ పూరేడువారిపల్లికు చెందిన రైతులు వెంకట్రామయ్య, ప్రభాకర్ వ్యవసాయ పంటలను తొక్కి మామిడి, కొబ్బరి, అరటి చెట్లను విరిచి ధ్వంసం చేసింది. గత కొన్ని నెలలుగా ఏనుగుల దాడి వల్ల పులిచెర్ల మండలంలోని తీవ్రంగా నష్టపోయారు.

దళిత శ్మశాన వాటికలకు రూ.30లక్షలు

సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు ఎంపీ ప్రసాదరావు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సభ్యులు, ఎస్సీ,ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు డి.ప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా సాంఘీక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం-1989 అమలుపై జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, ఛైర్మన్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపితోపాటు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, డిఆర్‌ఓ మోహన్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విక్రమ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సమీక్షించారు. డివిఎంసి సభ్యులు పలు సమస్యలు లేవనెత్తారు, గిరిజనులు ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కలిగి ఉండాలి, గిరిజను కాలనీలలో మెడికల్ క్యాంపు నిర్వహించాలి, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు విరివిగా లోన్లు మంజూరు చేయాలని, అత్యధిక సంఖ్యలో బ్యాంకు లింకేజీ, నీటి సమస్య, పాత బస్టాండు ఫుట్ పాత్‌పై చెప్పులు కుట్టే వారికి జీవన భృతి, గిరిజన పాఠశాలల వసతి సౌకర్యాలపై విన్నపం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విరివిగా ఋణాలు, వాటర్ ప్లాంట్ మరమ్మతులు, ఇండస్ట్రియల్ పాలసీపై అవగాహన కార్యక్రమాలు, ఎస్సీ ఎస్టీ కాలనీలలో మౌలిక వసతులు, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, అంబేద్కర్ లైబ్రరీని పిసిఆర్ కళాశాలలో ఏర్పాటు, కాణిపాక ఆలయంలో ఔట్సోర్సింగ్ సిబ్బంది తొలగింపుపై ఆందోళనలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, వారికి సంబంధించిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారమార్గాన్ని చూపాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధిత అధికారులు అందరూ సమగ్ర నివేదికలతో రావాలని సూచించారు. ఎస్సీ , ఎస్టీ మానిటరింగ్ కేసులు ఎన్ని పరిష్కరించారో, ఇరు వర్గాలను ఎన్ని రాజీ చేశారు సమగ్ర నివేదికలతో రావాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలో శ్మశానవాటికల అభివృద్ధి కొరకు ఎంపీ ల్యాండ్ నుంచి రూ.10 లక్షలు, జడ్పీ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సభ్యుల ఆమోదంతో పట్టణంలో గాంధీ విగ్రహం పక్కనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తంబళ్లపల్లికి చెందిన డాక్టర్ చదువుతున్న ఎస్సీ విద్యార్థికి చదువుకు, భోజనం వసతి కొరకు ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సభ్యులందరూ జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలను సందర్శించి సమస్యలను గుర్తించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. కాణిపాకం ఆలయంలో శానిటేషన్ ఔట్సోర్సింగ్ సిబ్బందిపై పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు ఆర్డీవో విచారణ అధికారిక నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని, రెండు రోజుల లోపల రిపోర్టు వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరించడానికి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పలమనేరు ఆర్డీవో భవాని, నగిరి ఆర్డీవో అనుపమ, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగిరి డిఎస్పీలు, డివిఎంసి సభ్యులు బి.మునీంద్ర నాయక్, వి.రాజ్ కుమార్, టి.వరలక్ష్మి, జీవీ.రమణ పాల్గొన్నారు.

స్లాబ్ బుకింగ్‌తో రిజిస్ట్రేషన్లు సులభం

- దళారి విధానానికి చెక్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఆస్తులు, భవన రిజిస్ట్రేషన్లు, వివాహ రిజిస్ట్రేషన్లు ఏదైనా సరే.. వేలకువేలు మధ్య దళారులకు సమర్పించుకోవాల్సిందే.. రిజిస్ట్రేషన్ కోసం దళారులను ఆశ్రయించాల్సిందే.. దళారులు లేనిదే ఏదీ కూడా రిజిస్ట్రేషన్ జరగదు, ఎలాంటి క్రయ,విక్రయాల కోసం రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్దకు వెళ్తితే ముందుగా దర్శనం ఇచ్చేది డాక్యుమెంట్ రైటర్స్ రూపంలో కనిపించేది దళారులే.. భూములు, గృహాల క్రయవిక్రయాల్లో చిన్నపాటి ఇబ్బందులు సవరిస్తామంటూ రిజిస్ట్రేషన్ అధికారులతో మాట్లాడుతామంటూ రిజిస్ట్రేషన్ పూర్తియ్యేంత వరకు వెంటుంటూ అన్నీ దగ్గరుండి చూసుకుంటూ వేల రూపాయలు దండుకుంటారు.

ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా నేరుగా క్రయ, విక్రయదార్లు (కొనేవాళ్ళు, అమ్మేవాళ్ళు) రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇందు కోసం స్లాబ్ బుకింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. దళారులను దూరం చేస్తూ రిజిస్ట్రేషన్ సేవలు సులభతరం చేస్తూ కొత్త విధానాన్ని అమల్లో తీసుకొచ్చింది.

బుకింగ్ విధానం ఇలా..

స్లాబ్‌లను తెలియజేసి అనువైన సమయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు సంబంధిత పత్రాలను అప్‌లోడ్ చేస్తారు. వివాహ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి వ్యక్తిగతంగా కుదరనివారు ఈ సేవ కేంద్రం ద్వారా ఆన్‌లైన్ నమోదు సులభంగా చేసుకోవచ్చు. కొత్త విధానంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేలా ప్రభుత్వం కొత్తగా స్లాబ్ విధానం అమల్లోకి తీసుకొచ్చింది. ఆన్‌లైన్ ద్వారా ఈ సేవలను పొందవచ్చు. ఆధార్ సంఖ్యతో కూడిన ఓటీపీలతో లావాదేవీలు జరిగేలా నూతన సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో ఎవరికీ అదనపు చెల్లింపులు చేయాల్సిన పనిలేదు. స్లాబ్ బుకింగ్ విధానంపై అవగాహన లేని వినియోగదారులు అవసరమైన సాయం కోసం జిల్లాలో అన్ని రిజిస్టేషన్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. క్రయ, విక్రయాదారులు, వినియోగదారులకు ఈ కేంద్రం ద్వారా రిజిస్ట్రేషన్ శాఖ సంబంధించిన వ్యవహారాలను తమంతట తామే చేసుకొనేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని రిజిస్టేషన్ కార్యాలయంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కూడా ఈ సేవలు అందుబాటులో ఉంటాయి.

సకాలంలో సమస్యలు పరిష్కరించండి

ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న మేయర్ అముద

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజల అందించిన వినతులను సకాలంలో పరిష్కరించాలని మేయర్ ఎస్.అముద అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం ప్రజాదర్బార్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మేయర్ పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలకు సంబంధించిన ప్రజలు తమ సమస్యలపైన వినతులు అందించారు. ఇందులో హౌసింగ్, రెవెన్యూ, మున్సిపల్, ఉపాధి అవకాశాలపై వినతులు అందించారు. పలు సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మొత్తం 28 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, ఎంఈ వెంకటరామి రెడ్డి, డీఈ వెంకట రమణ, డిప్యూటీ తహశీల్దారు ఇబ్రహీం పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

సత్వర చర్యలకు ఆదేశం

లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గురజాల

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శుక్రవారం సంతపేట పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. బుడమల చెరువును పరిశీలించి కట్టల అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు మొరవ నీరు సంతపేట రహదారులపై ప్రవహిస్తుండడంపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పక్కన కాలువలను తవ్వి నీరు రోడ్డు పైకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరానగర్‌లో రోడ్డుపై నీరు నిలవకుండా కల్వర్టర్‌ను నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న చుడా పార్కును పరిశీలించారు. విజయలక్ష్మి కాలనీ, దొంగల బావి తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. వర్షాల వల్ల ఎక్కడికక్కడ నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుడమల చెరువు నీరు రోడ్లపై ప్రవహించడం పై ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు.

తోరడి చెరువుకు గండి

అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని గండినాయనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తోరడి చెరువు మొరవకు గండి పడింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతోపాటు హంద్రీ నీవా జలాలు కూడా చేరడంతో చెరువు పూర్తిస్థాయిలో నిండి మొరవ పారుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అయితే శుక్రవారం మొరవకు గండి పడిందని స్థానికులు గుర్తించి ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలియజేశారు. గతంలో కూడా చెరువు మొరవకు గండి పడటంతో తాత్కాలికంగా పనులు చేశారు ప్రస్తుతం అదే ప్రదేశం నుంచి చెరువు నీరు వృథాగా పోతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మరమ్మతులు చేయకుంటే చెరువుకట్ట కింద ఉన్న రైతులకు పంట నష్టం తప్పదని, అధికారులకు పలుమార్లు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి చెరువు గండిని పూడ్చి, చెరువు కట్ట మర్మమతులు చేపట్టాలని, పంట పొలాలను రక్షించాలని కోరుతున్నారు.

మండలాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తాం..

భూముల కేటాయింపు, స్టాంప్ డ్యూటీ ప్రభుత్వమే భరిస్తుంది: కలెక్టర్

ప్రజాశక్తి- విజయపురం

మండలాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. నగరి నియోజకవర్గం విజయపురం మండలం కోసలనగరంలో పరిశ్రమల ఏర్పాటుపై అంబత్తూరు ఇండస్ట్రియల్ మానుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌తో కలసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోసల నగరంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ఏ- బ్లాక్‌లో 1,500 ఎకరాలు భూమిని గుర్తించడం జరిగిందని, పారిశ్రామిక వాడకు అవసరమైన నీటి సదుపాయం, రోడ్డు, మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. తెలుగు గంగ ద్వారా నిరంతరాయంగా నీటిని అందించడం జరుగుతుందన్నారు. పరిశ్రమలకు అవసరమైన భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి పూర్తి స్టాంప్ డ్యూటి ప్రభుత్వమే భరించి రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు. పరిశ్రమల హబ్ ఏర్పాటుతో నియోజకవర్గం అభివృద్ధి చెంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

శ్రీలంక కాలనీలో కాలువ ఏర్పాటు

శ్రీలంక కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గురజాల

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సమస్యలను ఆలకించడమే కాకుండా.. అక్కడిక్కడే పరిష్కరించి ప్రత్యేకత చాటుకున్నారు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. శుక్రవారం నగరపాలక పరిధిలోని 15వ డివిజన్ పరిధిలోని శ్రీలంక కాలనీలో ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎన్నోఏళ్లుగా ఎదుర్కొంటున్న కాలువ సమస్యను అక్కడికక్కడే చర్చించి పరిష్కరించారు. గ్రామం మధ్యలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరు వెళ్లడానికి దారిలేక ఇళ్ల మధ్య నిలిచి పోతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు సమస్యను తెలియజేయడంతో ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి పరిశీలించారు. నీరు వెళ్లేందుకు అవసరమైన కాలువ తవ్వడానికి వీలుగా దిగువనున్న భూమి యజమానితో మాట్లాడి కాలువ తీయడానికి ఒప్పించి కాలువ తీయించారు. అనంతరం కాలనీలోని మహిళలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ భవనం, కమ్యూనిటీ హాల్, తాగునీటి ట్యాంకు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న గృహాలకు సంబంధించి రెవెన్యూ రికార్డుల ప్రభుత్వ భూమిగా ఉందని, మార్చాలని స్థానికుల కోరగా అక్కడికక్కడే ఆర్డీఓకు చెప్పి రికార్డులు మార్చాలని, శ్మశాన వాటికకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలన్నారు. మేయర్ ఎస్.అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఆర్డీవో శ్రీనివాసులు, ఎంహెచ్‌వో డాక్టర్ పి.లోకేష్, తహశీల్దారు కులశేఖర్, టిడిపి నాయకులు ఈశ్వరరావు, నీరజాక్షుల నాయుడు, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

శ్రీలంక కాలనీ... ఇకపై జీజేఎం కాలనీ

స్థానిక అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.రాజా, మహిళలు టిడిపి కండువాలు వేసుకుని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పనిచేస్తామని ప్రకటించారు. అలాగే శ్రీలంక కాలనీ పేరును జీజేఎం కాలనీగా మారుస్తామన్నారు.

ప్రభుత్వ సబ్సిడీ జమ

'ఆక్రందన సభ' విజయం

- గుజ్జుఫ్యాక్టరీల మెడలు వంచైనా రూ.8 ఇవ్వాలి
- రైతు వ్యతిరేకిగా పూతలపట్టు ఎంఎల్ఎ తీరు
- రైతులకు న్యాయం జరిగేంతవరకూ ఉద్యమాలు
- మీడియాతో రైతుసంఘాల నాయకులు

ప్రజాశక్తి - తిరుపతి సిటి: పూతలపట్టు నియోజకవర్గం కలికిరి మురళీమోహన్ జాగీరు కాదని, మామిడి రైతులు అత్యధికంగా ఉన్నచోట సమావేశాలు ఏర్పాటు చేసుకునే హక్కు రైతుసంఘాలకు ఉంటుందని, చంద్రగిరి, చిత్తూరుల్లో మామిడి రైతుల సభ పెట్టుకోండంటూ ఆయన ఉచిత సలహాలు ఇవ్వాల్సిన అవసరం లేదు' అని రైతుసంఘాల నాయకులు ఎ.రామానాయుడు, పి.హేమలత, టి.జనార్ధన్ అన్నారు. సిపిఐ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ పూతలపట్టు ఎంఎల్ఎ మురళీమోహన్ దళితుల కోసం ఏనాడూ ఉద్యమించిన దాఖలా లేదన్నారు. దళితులు, రైతుల పక్షాన నిలుస్తున్నది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. మామిడి రైతులకు మొత్తం 12రూపాయలు కిలోకు ఇవ్వాల్సి ఉండగా, ప్రభుత్వ సబ్సిడీ రూ.4 ఆక్రందన సభ ముందు రోజు విడుదల చేయడమంటే అది రైతుసంఘాల విజయం తప్ప, మురళీమోహన్ భిక్ష కాదన్నారు. ఇంకనూ సింహభాగం పూతలపట్టు నియోజకవర్గంలో 20వేల మంది రైతులకు రూ.8 చొప్పున రూ.146 కోట్లు సత్వరం విడుదల చేయకుంటే ఎంఎల్ఎ కుర్చీని రైతులే లాగేయడం తథ్యమన్నారు. ఎపి రైతుసంఘం తరపున 2018లోనే బంగారుపాల్యంలో మామిడి రైతులు రాస్తారోకో నిర్వహించడం, మొగిలిలో శ్రీని ఫుడ్స్ వద్ద ధర్నాలు నిర్వహించిన ఫలితంగానే అప్పట్లో ప్రభుత్వాలు రూ.2.50 సబ్సిడీ చెల్లించిన చరిత్ర మురళీమోహన్‌కు తెలియకపోవడం అజ్ఞానమన్నారు. నాలుగు నెలలుగా మామిడి రైతులకు బిల్లులు రాక తమ గోడు, ఇబ్బందులు చర్చించుకునేందుకు ప్రభుత్వానికి నివేదించేందుకే ఆక్రందన సభ పెట్టుకుంటే ఎంఎల్ఎ మురళీమోహన్ చులకనగా మాట్లాడటం, అడుగడుగునా సభ .జరగనీకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడంతో రైతు వ్యతిరేకిగా ముద్రపడటం ఖాయమన్నారు. ఆక్రందన సభకు ఆహ్వానించేందుకు ఎంఎల్ఎను రావాలని కోరితే ముఖం చాటేయడమంటే భయపడటమేనని, సభ జరగనీకుండా అడ్డుకోవడం, అధికారులతో, ప్రైవేట్ వ్యక్తులతో కుయుక్తులు పన్నడం రాజకీయ విజ్ఞత అనిపించుకోదన్నారు. ప్రభుత్వాన్ని శాసించే గుజ్జు యజమానుల మెడలు వంచడానికి ఐక్య ఉద్యమాలు తప్ప మరోమార్గం లేదన్నారు. 40 ఫ్యాక్టరీలను నియంత్రించలేక 40వేల మంది రైతులకు అన్యాయం చేయడం తగునా అని ప్రశ్నించారు. జులై 22వ తేదీన జడ్పి సమావేశంలో రూ.8 ఇవ్వని ఫ్యాక్టరీల భరతం పడతామని బీరాలు పలికిన మాట మరిచిపోయారా అని మండిపడ్డారు. మామిడి రైతులకు సమాధానం చెప్పలేక ఎదురుదాడికి పూనుకోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన రూ.370 కోట్ల బకాయిలను తక్షణం ఇప్పించకపోతే భవిష్యత్‌లో జరగబోయే ఉద్యమాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.


విలేకరుల సమావేశంలో రైతుసంఘాల నాయకులు

బాలికల్లో ఆత్మవిశ్వాసం నింపాలి

- అంతర్జాతీయ బాలిక దినోత్సవం

శాంతిపురంలో.

ప్రజాశక్తి- విజయపురం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరిగాయి. బాలికల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ఉపాధ్యాయులు, అన్ని ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని ఎంఈఓ తెలిపారు. బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, లక్ష్మీ, శ్యామల, జిఎంఎస్‌కే పాల్గొన్నారు. **గంగాధర నెల్లూరు:** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలికలకు నిర్వహించిన పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఎంఈఓ ఆంజనేయులు శెట్టి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ, సర్పంచ్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **సోమల:** మండల కేంద్రమైన సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాల సందర్భంగా బాలబాలికలకు ఫోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సమాజంలో బాలికల పాత్ర తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంఈఓ శివరత్న, హెచ్‌ఎం హేమ సుధాకర్, ఎస్సై శివశంకర్, సూపర్వైజర్ హరిత పాల్గొన్నారు. **బైరెడ్డిపల్లి:** స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు దేశమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడిపిఓ అరుణ, ట్రైనింగ్ ఎస్సై జయశ్రీ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సావిత్రి పాల్గొని మాట్లాడారు. బాలికల రక్షణ, శిశు వివాహాల నిషేధం, లింగ సమానత్వం, విద్య ప్రాముఖ్యతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. **శాంతిపురం:** అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మండలంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సిడిపిఓ కల్పన, సూపర్‌వైజర్లు సుజాత, సుగుణ, ద్రాక్షయని ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచనలు, డ్రాయింగ్, ఉపన్యాసాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఎంఈవో చంద్రకళ, సబ్ ఇన్స్‌పెక్టర్ తేజస్విని, ప్రధానోపాధ్యాయులు కల్యాణరాం పాల్గొన్నారు. **యాదమరి:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల సంరక్షణ వారోత్సవాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.హేమలత అధ్యక్షతన నిర్వరహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ వినీతశ్రీ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. అలాగే గత వారం నిర్వహించి పోటీల్లో గెలుపొందిన 60 మంది విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వేణు, ఎస్ఇ చందు రాణి, మెడికల్ సూపర్వైజర్ లక్ష్మీపతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.సరళ కుమారి, బిపిసి బి.అనురాధ పాల్గొన్నారు. **రామకుప్పం:** అంతర్జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రామకుప్పం ఉన్నత పాఠశాలలో శాంతిపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ కల్పన, సూపర్ వైజర్లు పద్మావతి, కవిత, బీపీసీ శశికుమార్ ఆధ్వర్యంలో డ్రాయింగ్, ఉపన్యాసాలు, వ్యసారచనల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే బాలికల ప్రాముఖ్యత, ఫోక్సో యాక్ట్, న్యూట్రిషన్‌పై అవగాహన కల్పించారు. ఎంఈఓ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కార్వేటినగరం:** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఎంఈవో విజయ్ కుమార్ అంతర్జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఎంఈవో 2 మనోజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు మర్రి శేఖర్, సిహెచ్‌ఓ రాజేంద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజారమణి, అంగన్వాడీలు పాల్గొన్నారు. **పెద్దపంజాణి:** బాలికలకు విద్య సమాజంలో అత్యంత శక్తివంతమైన సాధనమని అందరూ చదువుకోవాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎన్.రెడ్డప్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలను నిర్వహించారు. బాలికలకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన బాలికలకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంపీడీవో బాలాజీ, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ హేమలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ పిల్లై, పిల్లల హక్కుల పరిరక్షణ అధికారి శివశంకర్, ఏపీవో ముర్గేషన్, మండల విద్యాశాఖ అధికారి గోపాల్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్స్ కల్పన, లత పాల్గొన్నారు. **వెదురుకుప్పం:** అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మండలస్థాయిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ బాలికల పాఠశాలలో పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓలు విజయ్ కుమార్, మనోజ్ కుమార్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు రాములు, కలై వాణి, బొజ్జా రాము, రవి, రంజిత్ కుమార్, మాలతి పాల్గొన్నారు.

యాదమరిలో..

జస్టిస్ రమేశ్‌కు అభినందనలు

ప్రజాశక్తి- పలమనేరు
రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ దొనాడి రమేశ్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పలమనేరుకు చెందిన రిటైర్డ్ స్పెషల్ మెజిస్ట్రేట్ జి.మధుసూదన్ రావు, సీనియర్ టిడిపి నాయకులు బి.దొరస్వామి నాయుడు, జి.సుబ్రమణ్యం నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ చరవాణి ద్వారా అతనికి శుభాభినందనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఆయన తిరిగి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిగా ప్రమాణస్వీకారం చేయడం తమకెంతో ఆనందంగా ఉందని, మన ప్రాంతానికి చెందిన వ్యక్తి మనందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని ఆనందం వ్యక్తం చేశారు.

పారిశుధ్య కార్మికులకు దీపావళి కానుక

ప్రజాశక్తి- పలమనేరు: ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో పలమనేరు పురపాలక సంఘ పారిశుధ్య కార్మికులకు దీపావళి పండుగ కానుకగా రైన్ కోట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అపుస్మా ప్రెసిడెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ పలమనేరు పరిశుభ్రంగా ఉంచుటలో పారిశుధ్య కార్మికుల కృషి ఎనలేనిదని వారి కృషి వలనే పలమనేరు రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ అవార్డు సాధించగలిగిందని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా వారి రైన్‌కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎన్వీ.రమణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్ల ద్వారా పారిశుధ్య కార్మికులకు ప్రోత్సాహకాలు అందించడం శుభపరిణామని వారిని అభినంధించినారు. కార్యక్రమంలో అపుస్మా ఆర్‌ఓ అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రసాద్, గిరిధర్ మూర్తి, జగదీశ్, ప్రమోద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సాంకేతికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: విద్యార్థులు నేటి సమాజానికి అనుగుణంగా సాంకేతికంగా అభివృద్ధి చెందాలని విజయం విద్యాసంస్థల అధినేత తేజమూర్తి అన్నారు. స్థానిక విజయం సైన్స్ అండ్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల సాంకేతిక అభివృద్ధిని కాంక్షిస్తూ టెక్నార్క్ - 2025 ఆర్డినో ఇన్నోవేన్స్ ప్రాజెక్టు ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజమూర్తి, డైరెక్టర్ శైలజ మూర్తి, ప్రిన్సిపల్ గోపి విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యత పట్ల దిశానిర్దేశం చేశారు. సైన్సు పురోగతిని అన్వేషించాలని విద్యార్థులకు సూచించారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి

కుప్పంలో..

ప్రజాశక్తి-సోమల: విజయ నగర సామ్రాజ్యాన్ని ఏకచత్రాధిపత్యంగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయల 490వ వర్ధంతిని మండల కేంద్రమైన సదుంలో ఘనంగా జరుపుకున్నారు. రాయలవారి కాలంలో రతనాలు రాజులు పోసి అమ్మారని చరిత్రలో సువర్ణస్వరాలతో లెక్కించారని అలాంటి మంచి పరిపాలన చేసిన శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు. శ్రీకృష్ణదేవరాయ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. బలిజ సంఘం నాయకులు గట్టు రమేష్, కటారి రామయ్య, గణేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కుప్పం: శ్రీకృష్ణదేవరాయల పాలన స్వర్ణ యుగానికి ప్రతికని ఆయన పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని కుప్పం బలిస సంఘం నేతలు పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయల 496వ వర్ధంతిని పురస్కరించుకొని కుప్పం మన్సిపాలిటీ డీకే పల్లి వద్దనున్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. బలిజ సంఘం నేత గోపి, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, ప్రభాకర్ కౌన్సిలర్ సోమశేఖర్, బలిజ నేతలు మంజునాథ్, చలపతి, మాజీ సర్పంచ్ మణి పాల్గొన్నారు.

ఎమ్మెస్సార్

జాతీయ స్థాయి కథల పోటీలకు ఆహ్వానం

ప్రజాశక్తి- పలమనేరు: మలిశెట్టి సీతారామ్ స్మారకార్థం ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఔత్సాహిక రచయితల నుండి కథలు ఆహ్వానిస్తున్నామని, బహుమతి పొందిన కథలతో పాటు మరికొన్ని ఎంపిక చేసిన ఉత్తమ కథలతో 'కథా ప్రపంచం 2025' పుస్తకం ప్రచురించబడుతుందని మలిశెట్టి సీతారామ్ స్మారక ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు మలిశెట్టి శ్యాం ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కమిటీ ఎంపిక చేసిన ఇద్దరు సాహితీవేత్తల్లో ఒకరికి మలిశెట్టి సీతారామ్ స్మారక జీవన సాఫల్య సాహితీ పురస్కారం-2025, మరొకరికి మలిశెట్టి సీతారామ్ స్మారక వార్షిక సాహితీ పురస్కారం అందజేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు యుగంధర్ 93947 82540, శాస్త్రి 88857 62720ను సంప్రదించాలని తెలిపారు.

జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- యాదమరి: క్రీడా వస్తువులపై జీఎస్టీ తగ్గింపు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని జీఎస్టీ నోడల్ ఆఫీసర్ జితేంద్రబాబు తెలిపారు. మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌లో స్పోర్ట్స్ వస్తువులపై జీఎస్టీ 12 నుంచి 5 శాతంకు తగ్గిందని తెలిపారు. ఇన్‌ఛార్జి హెచ్ఎం భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు కె.కనకాచారి, ఉమాపతి, ఎక్సిక్యూటివ్ టాక్స్ అధికారి వివేల్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణదేవి పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి- కుప్పం: జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కూటమి శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం జీఎస్టీ తగ్గింపుపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు అందజేశారు. మాజీ ఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్, పార్టీ విస్తరణ కమిటీ సభ్యుడు మంజునాథ్, రెస్కో డైరెక్టర్ శివ, వన్యకుల క్షత్రియ డైరెక్టర్ వేణు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి అమానుషం

జిల్లాలో ఏమార్పీఎస్ నేతల నిరసన..!

రామకుప్పంలో..

ప్రజాశక్తి- రామకుప్పం: సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ రామకృష్ణ గవాయిపై దాడి అమానుషమని శుక్రవారం ఏమార్పీఎస్ నేతలు రామకుప్పం ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ధనరాజుపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిరసన చేపడుతున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎంపీ.ప్రకాష్, నియోజకవర్గ కో ఇంచార్జ్ వెంకటేష్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్‌పై దాడి జరగడం రాజ్యాంగంపై దాడి జరిగినట్టుగా భావిస్తున్నామన్నారు. దేశంలో దళిత వర్గాల ప్రజలు ఏ స్థాయిలో ఉన్న ఇలాంటి అఘాయిత్యాలు జరగడం బాధాకరమన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్ కౌలేష్‌కు వినతిపత్రం అందించారు. పాపన్న, గోవిందప్ప, జయప్ప, రవీంద్ర, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ సూరపాకం యువరాజు మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ధర్మన్న, ముని, వాసు, లోకనాథం, సర్పంచ్ వెంకటముని పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: సుప్రీం కోర్టు జడ్జిపై దాడి వెనకున్న శక్తులను గురించి వారిపై కేసు నమోదు చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కిషోర్ మాదిగ డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గ ఇన్చార్జి ఉమాపతి, మండల ఇన్చార్జిలు ప్రవీణ్ కుమార్, సుబ్రహ్మణ్యం, హరిబాబు, నాగరాజు, హరిప్రసాద్, ఈశ్వరి, మంజుల పాల్గొన్నారు.

సోమలలో..

బంగారుపాళ్యంలో..

సోమల: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి నిందితుడి వెనుక ఉండి నడిపిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

కుప్పం: సిజెఐ గవాయిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా గవాయిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు రాజ్ కుమార్, మురుగేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ చిట్టిబాబుకు వినతిపత్రం అందజేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రభుత్వ నిర్ణయంపై పంచాయతీ కార్యదర్శుల హర్షం

ప్రజాశక్తి -కుప్పం: కుప్పంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. గ్రామపంచాయతీ క్లస్టర్ల విధానం రద్దు చేసి గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలన యూనిట్లుగా చేయడానికి పునర్వ్యవస్థీకరణ ద్వారా గ్రేడ్ల కుదింపు, గ్రేడ్ల అప్డేషన్, ప్రమోషన్లు, అలాగే పంచాయతీ కార్యదర్శి పేరును పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చిన కూటమి ప్రభుత్వంపై కుప్పం నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో కీలకమైన ఉద్యోగులని వారికి గౌరవం ఇంకా కల్పించాలనే ఉద్దేశంతో అధికారిక హోదా కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరు మరింత బాధ్యతగా ప్రజలకు మరింత చేరువై పనిచేయాలని కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఏపీ ఈడబ్ల్యూడీసీ రాజశేఖర్, హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ మునిరాజు, జనసేననేత నరేష్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మండల అధ్యక్షుడు రాజగోపాల్, కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు సుగుణమ్మ పాల్గొన్నారు.

ఈవోపీఆర్‌డీగా నాగరత్నమ్మ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: ఎస్ఆర్ పురం మండల నూతన ఈఓపిఆర్డిగా నాగరత్నమ్మ బాధ్యతలను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్వేటినగరంలో గ్రూప్ వన్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రమోషన్ మీద ఈవోపీఆర్డిగా ఎస్ఆర్ మండలంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

పాలమిత్రలకు మిక్సీలు పంపణీ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని పాడి రైతుల సంక్షేమమే శ్రీజ డెయిరీ ప్రధాన లక్ష్యమని శ్రీజ డెయిరీ వెదురుకుప్పం ఏరియా మేనేజర్ కుమార్ రాజ తెలిపారు. శుక్రవారం వెదురుకుప్పం పాల శీతలీకరణ కేంద్రం పరిధిలో పాలమిత్రలకి దీపావళి పండుగ సందర్భంగా మిక్సీలు బహుమతి గా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పాడి రైతులకు, పశువులకు శ్రీజ డెయిరీ వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. సూపర్‌వైజర్ నరసింహారెడ్డి పాడి రైతుల సంక్షేమం లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. వెటర్నరీ అసిస్టెంట్ రూపస్ పశువుల ఆరోగ్య రక్షణ గురించి వివరించారు.

మంగళవారం సెలవు ఇవ్వాలి

ఏపిటిఎఫ్ వినతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: దీపావళి పండుగ సందర్భంగా 21వ తేదీ మంగళవారం జిల్లాలో చాలా మంది కేదారీ వ్రతం చేయుచున్నందున విద్యాసంస్థలకు జిల్లా వ్యాప్తంగా సెలవు మంజూరు చేయాలని శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏడి సుకుమార్‌ని కలసి ఏపీటీఎఫ్ 257 నేతలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ప్రభాకర్, జిల్లా మాజీ అధ్యక్షులు గోపీనాథ్, జిల్లా గౌరవ అధ్యక్షులు ముక్తార్ అహ్మద్, జిల్లా కార్యదర్శి సిపి కృష్ణమూర్తి, రూటా ప్రెసిడెంట్ జి.మునీర్ అహ్మద్ పాల్గొన్నారు.

శబరిమల యాత్రకు ఎమ్మెల్యే

ప్రజాశక్తి- ఐరాల: భక్తి పూర్వక వాతావరణంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీ మోహన్ శబరిమల యాత్రకు బయలుదేరారు. 41 రోజుల దీక్షను పూర్తి చేసుకున్న ఆయన శుక్రవారం కుటుంబ సభ్యులు, భక్తుల సమక్షంలో కాణిపాకం శివాలయంలో ఇరుముడి కట్టుకున్నారు. యాత్రకు ముందుగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైద్యసేవలు క్వాలిటీగా నిర్వహించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి. సుధారాణి ఆదేశాలతో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ హనుమంతరావు జిల్లాలోని ఆశా నోడల్ అధికారులతో శుక్రవారం మాతా శిశు సంరక్షణ సేవలపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీగా నమోదు మొదలుకొని మనం ఇచ్చే ప్రతిసేవ కచ్చితత్వంతో ఉండాలని, వెయ్యి రోజులపాటు వారిపై నిఘా ఉంచి ప్రతిసేవ అందించాలని తద్వారా మాత శిశు మరణాలు లేని సమాజ స్థాపనకు కృషి చేసినవారమవుతామని తెలిపారు. సమాజం ఆరోగ్యానికి మొదటి సూచిక మాత శిశు మరణాలు లేని సమాజమే అని కావున ఆ దిశగా ప్రతి సర్వీసు ఆశాలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిల ద్వారా సేవలను మానిటర్ చేస్తూ ఎప్పటికప్పుడు అందించినట్లయితే మాతా శిశుమరణాలను తగ్గించవచ్చు అన్నారు. ఆశాలు ప్రతి రోజు తప్పకుండా యాప్స్‌ను లాగిన్ చేయాలన్నారు. త్వరలో చిత్తూరు జిల్లాలో ప్రవేశపెట్టబోయే డిఐఎన్సీ టెలి మెడిసన్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గిరి, డాక్టర్ అనూష, రోజారాణి, మూర్తి, ఆశా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ హనుమంతరావు

సబ్సిడీ ఉలవల కోసం రైతుల నిరీక్షణ

ప్రజాశక్తి- పలమనేరు రూరల్ (గంగవరం)
గంగవరం, పలమనేరు రూరల్ మండలాలలో రైతులు ఎక్కువగా మెట్ట ప్రాంతాలలో వర్షాధార వేరుశనగ పంటలు పండించేవారు. వేరుశనగ పంట జూన్ ఆఖరి జూలై మొదటి వారంలో విత్తనాలు వేయాల్సి ఉంది. ఆ సమయంలో వర్షం రాకపోవడంతో వేరుశనగ విత్తనాలు వేయలేకపోయారు. దీనికి తోడు సాగు ఖర్చులు పెరగడం, ఏనుగులు, అడవి పందుల బెడద ఎక్కువ కావడంతో వేరుశనగ పంటకు రైతులు దూరమైపోయారు. వేరుశనగ విత్తనాలు వేయని రైతులకు ఉలవలు వేసుకోవడానికి కూడా సీజన్ ముగుస్తున్నా ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ఉలవలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రతి సంవత్సరం రైతులకు ప్రభుత్వం ఉలవలు పంపిణీ చేసేవారు కానీ ఈ సంవత్సరం ఇంతవరకు సబ్సిడీతో ఉలవలను ఇవ్వలేదని రైతులు వాపోతున్నారు. వర్షాధార మెట్ట భూములున్న రైతులకు ఉలవలు వేసుకోవడానికి సమయం దాటుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సబ్సిడీతో ఉలవలను వీలైనంత త్వరగా ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

వేరుశనగ విత్తనాలు వేయకపోవడంతో బీడుగా పొలాలు

జిల్లా స్థాయికి ఎంపికైన మండల విద్యార్థులు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరి పిసిఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో జరిగిన డివిజన్ స్థాయి వాలీబాల్ క్రీడలో అండర్ -14 బాలికల విభాగంలో తమ పాఠశాల విద్యార్థులు అత్యంత అద్భుతంగా ప్రదర్శించి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళావతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని గంగమ్మ గుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రియ, చాందిని, కీర్తన, కావ్య జిల్లాస్థాయిలో కూడా రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని అన్నారు. క్రీడపై ప్రత్యేక శిక్షణ ఇచ్చిన వ్యాయామ దర్శకుడు లోకనాథంను అభినందించారు. ఉపాధ్యాయ బృందం బాలాజీ, చంద్రశేఖర్, బాబు, పద్మశ్రీ, సరోజమ్మ, జానకి దేవి, సత్య, అరుణకుమారి, ప్రసన్నకుమారి, మహేష్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులుగా సద్గుణ

ప్రజాశక్తి-కుప్పం
కుప్పం నియోజకవర్గం పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు కుప్పం మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్.సద్గుణ, గౌరవాధ్యక్షులుగా శివ శంకరయ్య, ఉపాధ్యక్షులుగా వనిత, సాదిక్ అలీ, ట్రెజరర్‌గా మంజునాథ్ జనరల్ సెక్రెటరీగా శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీగా అశోక్, సుధాకర్, జ్యోతి, అంజాద్ బాషా ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాండవ కృష్ణ, అశ్వత్ నారాయణ, శివకుమార్, మిథున్, రవికుమార్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు సద్గుణ తెలిపారు.

విజ్ఞానవంతుల సేవలు సమాజాభివృద్ధికి తోడ్పడాలి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: విజ్ఞానవంతుల సేవలు సమాజాభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో పురుషోత్తం స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈసమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి విజ్ఞానవంతులైన వారి సేవలు చాలా అవసరమని పదవీ విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమంలో అధికారులు, సహచరులు ఆయన సేవలను కొనియాడుతూ, విద్యా రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తమ విద్యార్థుల ప్రేమ, సహచరుల మద్దతు పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

క్రైం న్యూస్

రైలు ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి- కుప్పం:
కుప్పం రైల్వేస్టేషన్ సమీపంలోని డీకేపల్లి రైల్వే గేటు వద్ద వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని వృద్ధురాలు మృతి చెందింది. కుప్పం మున్సిపాలిటీ డీకే పల్లికి చెందిన మారెమ్మ (65) రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డ మారెమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. కుప్పం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దారికి అడ్డంగా పశువుల పాక

దారికి అడ్డంగా పశువుల పాకను పరిశీలిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జోకుపాలెం గ్రామంలో రోడ్డుకు అడ్డంగా మధ్యలో పశువుల కొట్టం ఏర్పాటు చేయడంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామానికి చెందిన కృష్ణప్ప భార్య పార్వతమ్మ రోడ్డుకు అడ్డంగా పశువుల పాకను వేసి పశువులను పెంచుతున్నారు. దీంతో గ్రామస్తులకు ఆ దారిలో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని పలుమార్లు విన్నవించినా వినిపించుకోలేదు. దీంతో గ్రామస్తులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రెవెన్యూ శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. వీఆర్వోలు రాజేష్, భరణి, హెడ్‌కానిస్టేబుల్ నాగరాజ్, రామకృష్ణ, కానిస్టేబుల్ రంజిత్ సంఘటనా స్థలానికి వెళ్లి వెరిఫికేషన్ నిర్వహించారు. వెంటనే షెడ్యూను తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- పలమనేరు: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పలమనేరు మహాత్మా గాంధీ పార్క్‌లోని మహాత్మా గాంధీకి ఏఐటియుసి మున్సిపల్ కార్మికులు వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. నాయకులు పి.రఘు, బుర్ర మంజునాథ్ బాబు, వి.రమేష్, టి.శ్రీనివాసులు, జి.జాన్ ఆనంద, హెచ్.బాబు, సి.మురళి పాల్గొన్నారు.

దళిత డీఎస్పీ పై దాడి దారుణం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎస్సీ కులానికి చెందిన డీఎస్పీ హోదాలో పనిచేస్తున్న అధికారిపై జరిగిన దౌర్జన్యంపై పోలీసు ఉన్నతాధికారులు కేసు నమోదు చేయకపోవడం దురదృష్టకరమని దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ ఆరోపించారు. చిత్తూరు ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్వేటినగరం కత్తిరిపల్లికి చెందిన డిఎస్‌పి జనార్దన్‌రావు ఆ గ్రామంలో ఒక భూమిని కొనుగోలు చేశారని, అయితే కొనుగోలు చేసిన భూమిలోకి ఆయనను వెళ్ళనీకుండా ఆ గ్రామంలోని అగ్రకులస్తులు దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. ఈ ఘటనపై డీఎస్పీ జనార్దన్ రావు నగరిలో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోగా తిరిగి ఆయనపైనే కేసు నమోదు చేస్తామని నగరి పోలీసులు చెప్పడం బాధాకరమన్నారు. పోలీసుశాఖలో దళితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన చెందారు. ఎస్పీ స్పందించి దీనిపై చర్యలు చేపట్టాలని కోరారు.

కుర్చీలు వితరణ

ప్రజాశక్తి- రామకుప్పం: మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాల్లో శుక్రవారం ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సిబ్బందికి వీర్నాపురం గ్రామానికి చెందిన నాగరాజు కుర్చీలను వితరణ చేశారు. తహశీల్దార్ కౌలేష్, ఇంచార్జ్ ఎంపీడీవో మురళీధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణచారి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామ్మూర్తి, గుర్రప్ప పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి:
ద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికలను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల సంస్థకు రూ.192 కోట్లు మిగులుతాయని, వేతన వ్యత్యాసాలను సవరించవచ్చని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రమణ్యం అన్నారు. ఎపి పవర్ జేఏసీ సమ్మెకు దిగితే తాము అండగా ఉంటామనానరు. ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ఎదుట శుక్రవారం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ధర్నా నిర్వహించారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు 1999లో జాయిన్ అయితే పాత పెన్షన్ కోసం కమిటీలు వేశారు తప్ప, ఒరిగిందేమీ లేదన్నారు. నిన్నమొన్న గెలిచిన కోట్లకు పడగలెత్తిన ఎంఎల్ఎలకు, ఎంపిలకు రెండు మూడు పెన్షన్లు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. కార్మికవర్గ ప్రయోజనాలకు అనుగుణంగా చట్టాలు మార్చాలన్నారు. పెన్షన్ భిక్ష కాదని, కార్మిక ఉద్యోగుల హక్కు అని అన్నారు. సంస్కరణల పేరుతో ఇష్టానుసారంగా గ్రేడ్2లను డేటా ఎంట్రీ ఆపరేటర్లని రకరకాల పేర్లు, రకరకాల స్కేళ్లలో యాజమాన్యం ప్రైవేటీకరణలో భాగంగా జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ విధానాలనే ప్రస్తుత ప్రభుత్వమూ అమలు చేస్తోందన్నారు. తాజాగా అక్టోబర్ 9న కేంద్రం ఇచ్చిన విద్యుత్ అమెడ్మెంట్ బిల్లును వ్యతిరేకిస్తున్నామన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జయచంద్ర మాట్లాడుతూ గత 25 రోజులుగా హమాలీలు తమ సమస్యలపై రిలే నిరాహారదీక్షలు చేస్తుంటే వాళ్లను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. సంస్థను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లడానికి సృష్టించిన వాటిని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. అందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని స్ట్రగుల్ కమిటీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. యూనియన్ కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేయకపోతే సమ్మెలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు రవికుమార్, శరత్, మురళి, చిరంజీవి, సోము, ప్రకాష్, వెంకటేష్ ఆరోగ్యదాస్, ధర్మ, గుణ తదితరులు పాల్గొన్నారు.